## పాఠము-21

# పుణ్యాత్ముల సమాధుల విషయంలో హద్దుమీరుట దైవేతరుల ఆరాధన జరిగేందుకు అనువుగా వారి సమాధులను విగ్రహారాధనాలయాలుగామార్చుట

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించిరి:

"ఓ అల్లాహ్! నా సమాధిని విగ్రహమువలె చేయకుము. దేనినైతే ప్రజలు పూజించుదురో వారిపై అల్లాహ్ ఆపద వచ్చిపడునో ఎవరైతే తమ ప్రవక్తల సమాధులను ఆరాధనా స్థలములుగా మార్చుకుందురో."

ఇబ్నె జరీర్ రహ్మతుల్లా అలైహ్ "అఫరఐ తుముల్లాత వల్ ఉజ్జా" యొక్క తఫ్సీర్‌లో, సుఫ్యాన్, మన్‌సూర్ విధానములో ముజాహిద్‌గారి ఉల్లేఖనంలో ఈ విధముగా విశదీకరించెను:

"లాత్" హజ్ చేయుటకు వచ్చువారికి విపరీతమైన సేవలు అందించు వాడు. అతడు మరణించిన తరువాత ప్రజలు అతని సమాధిపై, సమాధి సేవకులై కూర్చుండిరి.

అబూ అల్ జవ్జా కూడా హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హు) నుంచి ఈ విధముగా ఉల్లేఖించారు: లాత్ హాజీలకు విపరీతమైన సేవలు అందించేవాడు.

హజరత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: "ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం), సమాధులను దర్శించు స్త్రీలను శాపగ్రస్తులవుతారని పలికెను. సమాధులపై మస్జిద్‌లు నిర్మించేవారు, సమాధుల వద్ద దీపములు వెలిగించేవారు కూడా శాపగ్రస్తులవుతారని పలికెను. (దీనిని 'అహ్లుస్సునన్' పొందుపరిచెను).

# దీనిలో 10 పాఠములు కలవు

1. విగ్రహముల గురించి విశదీకరించబడెను (కాబా గృహములో అధిష్టించిన విగ్రహముల గురించి).
2. ఆరాధన విశదీకరించబడెను.
3. ప్రవక్త ఆయనకు ఏ కీడు సంభవించునని అనుమానము కలిగెనో వాటి నుండి అల్లాహ్‌ను శరణు వేడుకొనెను.
4. ప్రవక్త "యా అల్లాహ్! నా సమాధిని ప్రజలు పూజించు విగ్రహముగా చేయకుము" అని ప్రార్థించినప్పుడు "మునుపటి ప్రజలు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనా స్థలములుగా చేసుకొనిరి" అని కూడా స్పష్టపరిచెను.
5. ప్రవక్త (సఅసం) "ఇటువంటి పనులు చేసిన వారిపై విపరీతమైన ఆపదలు వచ్చిపడెను" అని ఉద్బోధించెను.
6. 'లాత్' అరబ్బులలో అతి పెద్ద విగ్రహము. దాని ఆరాధన ఏ విధముగా ప్రారంభమయ్యెనో తెలుపబడెను.
7. 'లాత్' ఒక మంచి సేవకుని సమాధిగా ఉండెనని తెలియుచున్నది.
8. 'లాత్' సమాధిలో పూడ్చిపెట్టబడిన మనిషి పేరు.
9. ప్రవక్త (సఅసం) "సమాధులను దర్శించు స్త్రీలు శాపగ్రస్తులగుదురని" తెలిపెను.
10. "సమాధులపై దీపములు వెలిగించువారు కూడా శాపగ్రస్తులగు దురని" ప్రవక్త (సఅసం) పలికెను.